మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం
23 అక్టోబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# కొమురం భీమ్ ఆశయాల సాధనే నిజమైన నివాళి.

- చర్లలో ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు..
విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన భారత రాష్ట్ర సమితి నాయకుల

**చర్ల అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో కొమురం భీమ్ జయంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన పోరాటాలను స్మరించుకుంటూ ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల సమన్వయకర్త దొడ్డి తాతారావు మాట్లాడుతూ, ఆదివాసీల ఆత్మగౌరవం కోసం, వారి హక్కుల సాధన కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆదివాసీల స్వయం పాలన కోసం ఆయన చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు.

**కొమురం భీమ్ ఆశయాలకు పెద్దపీట.**

నాడు కొమురం భీమ్ ఇచ్చిన 'మా గూడెంలో మా రాజ్యం' అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం 3,146 గూడేలు, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి ఆదివాసీల స్వయం పాలనకు ప్రాధాన్యమిచ్చిందని దొడ్డి తాతారావు అన్నారు. కొమురం భీమ్ పేరుతో జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు, హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఆయన పేరుతో ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించిందని గుర్తుచేశారు. అంతేకాకుండా ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ భావితరాలకు ఆయన పోరాట స్ఫూర్తిని అందించిందని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిదని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ఆదివాసీ నాయకులు పలక రమేష్, దుబ్బ సమ్మయ్య, యామల వెంకటేశ్వరరావుతో పాటు పార్టీ సీనియర్ నాయకులు పంజా రాజు, కాకి అనిల్, కొంబత్తిన రాము, గోరింట్ల వెంకటేశ్వరరావు, ఆంబోజి సతీష్, తడికల బుల్లెబ్బాయి, కనుకు భద్రం, అలవాల కృష్ణ, గాధంశెట్టి కిషోర్, పాసిగంటి సంతోష్, కొంగురి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి.

- నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి.
- విలేకరుల సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొదిల సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి యలమందల జగదీష్.

**ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గవర్నర్ కోటాలో డాక్టర్ లోకేష్ యాదవ్ ఇవ్వాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొదిల సతీష్ యాదవ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనూ , ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం నాయకుడు నుండి రాష్ట్ర అధికార ప్రతినిధి గా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడిన లోకేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ బిడ్డ జంపాల రాజేష్ లకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోతే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రాజ్యసభ, మంత్రి పదవి కూడా ఒక్క బీసీకి కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభా శాతం ఎక్కువగా ఉన్నా చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం కరువైందని పేర్కొన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని




ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీలకు న్యాయం చేయాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఉద్యమానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వీరబాబు, పగడాల హనుమంతరావు, రాగం కోటి, నాగరాజు, వినయ్, వంశి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఉద్యమిస్తాం.

- తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనెం రవికిరణ్.
- చర్లలో ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు.

**చర్ల అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:** ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు కొమురం భీమ్ ఆశయాలను కొనసాగిస్తూ, ఆదివాసీ హక్కుల పరిరక్షణకు నిరంతరం ఉద్యమిస్తామని తుడుందెబ్బ చర్ల మండల అధ్యక్షుడు పూనెం రవికిరణ్ అన్నారు. చర్ల మండల కేంద్రంలోని తుడుందెబ్బ కార్యాలయ ప్రాంగణంలో గురువారం తుడుందెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో కొమురం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పూనెం రవికిరణ్ మాట్లాడుతూ, నేడు ఆదివాసీ సమాజానికి గుర్తింపు, హక్కులు లభించడంలో కొమురం భీమ్ చేసిన పోరాటం ఎంతో కీలకమని అన్నారు. ఆదివాసీ యువత ఆయన పోరాట చరిత్రను, త్యాగాలను గుర్తుంచుకోవాలని సూచించారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే ప్రయత్నాలు జరిగితే వాటిని తుడుందెబ్బ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు.

**ఆదివాసీ హక్కుల పరిరక్షణే లక్ష్యం.**

ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు దక్కాల్సిన హక్కులను హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పూనెం రవికిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల హక్కులు, చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారుల వైఖరిని ప్రశ్నిస్తూ పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తమ ప్రాంతాన్ని, తమ హక్కులను కాపాడుకోవడానికి చేపట్టిన ఉద్యమం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని పేర్కొన్నారు. కొమురం భీమ్ ఆశయ సాధన కోసం ఆదివాసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చి ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ సీనియర్ నాయకుడు తాటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కోరం బిక్షపతి, ఉపాధ్యక్షుడు తుర్రం ఆదినారాయణ, పురిటి ప్రశాంత్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కలం శ్రీనివాస్, కోశాధికారి సోడి రవీంద్ర, సహాయ కార్యదర్శి తాటి శ్రీను, కార్యదర్శి మిడియం కృష్ణ, పూనెం రాంబాబు, వాడ శ్రీను, సంస్థాగత కార్యదర్శి సరేం హరిదీప్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయితీల అభివృద్ధికి నిధులు ఇవ్వండి:ఎమ్మెల్యేకు వినతి.

**కారేపల్లి అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ ఉపాధ్యక్షుడు వీసం వీరస్వామి విజ్ఞప్తి చేశారు.. వైరా క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం ఎమ్మెల్యేకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసింగరేణి మండల గ్రామ పంచాయతీలకు అదనంగా ఇందిరమ్మ ఇల్లు రాయించాలని కోరారు. ప్రతి ఒక్క పంచాయతీకి పది లక్షల సిసి రోడ్లు లేదా కమ్యూనిటీ హాల్ అంగన్వాడి స్కూల్ శాంక్షన్ చేయాలని కోరారు. ఎమ్మెల్యే సావధానంగా విని ప్రతి ఒక్క పంచాయతీ నుంచి పది లక్షల పనులకు సంబంధించి ప్రతిపాదనలు ఇవ్వమని ఆదేశించినట్లు తెలిపారు. సింగరేణి మండల సర్పంచ్లందరికీ తెలియజేయునది ఏమనగామీ పంచాయతీలో సిసి రోడ్లు కు సంబంధించిన సమాచారం వాట్సాప్ చేయగలరని కోరారు.



## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి కార్యక్రమం.



**ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా లోని ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తామని ఫిర్యాదీ దారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాసరావును పరామర్శించిన మున్నూరు కాపు ట్రస్టు బోర్డు అధ్యక్ష, కార్యదర్శులు.

**ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:** సత్తుపల్లి మున్నూరు కాపు సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాసరావు వాసు ను పరామర్శించిన మున్నూరు కాపు ట్రస్టు బోర్డు అధ్యక్ష, కార్యదర్శులు కనకం జనార్ధనరావు, కనిశెట్టి నర్సయ్య, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, రాష్ట్ర కార్యదర్శి గోవింద్ శ్రీనివాస్ రావు, సత్తుపల్లి మున్నూరు కాపు నాయకులు నల్లాకుల సూరి బాబు, బత్తుల పవన్ కుమార్, చంటి, నాయుడు తదితరులు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కాలు ఫ్రాక్చర్ అయ్యి రెస్ట్ తీసుకుంటున్న సుంకర వాసును వారి ఇంటి వద్ద కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



## జూనియర్ బాలికల జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ.

**ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్న 48వ జూనియర్ బాలికల జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్--2026 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు భీమనాదుల అశోక్ రెడ్డి, సెక్రటరీ వరికూటి మోహన్, కోశాధికారి కోపిల తంబి, వేముల ఆది, నాయకులు లింగాల రవికుమార్, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు కొప్పుల అశోక్, నాయకులు యువ గోపి, సంఘం ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## పాత లింగాలలో ఘనంగా అమ్మవారి శోభాయాత్ర.

- చీరలు, కలశం వేలం లో భారీగా పాల్గొన్న మహిళ లు, భక్తులు.
- రూ.40 వేలకు కలశాన్ని దక్కించుకున్న వత్స శ్రీనివాసరావు.

**కామేపల్లి అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో దసరా పండుగ సందర్భంగా జరిగిన చీరలు,కలశం వేలం పాటలో భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని విజయవం తం చేశారు. కలశాన్ని రూ. 40 వేలకు వత్స శ్రీనివాసరా వు దక్కించుకున్నారు.అ నంతరం డప్పులు,డీజే లతో సంప్రదాయ నృత్యాలతో అమ్మవారి శోభాయాత్ర ను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి శోభాయాత్ర ను జై భవాని కమిటీ సభ్యులు యుగంధర్, వేణు, రోహిత్, సాయి, సాంబ, మనోహర్, ముకేష్ లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిలివేరు లక్ష్మీనారాయణ, షేక్ మునీరు, సర్పంచ్ కిన్నెర సుజాత, మాజీ సర్పంచ్ నాగయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థరహితం.

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు రోడ్లు ఎక్కటం విడ్డూరంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మంత్రివర్గ సహచరులతో కలిసి నిష్పక్షపాతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఉదాహరణకు రైతు రుణ మాఫీ,ఉచిత ఆర్ టి సి బస్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్,అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వటంలో రాజకీయానికి తావులేకుండా నిష్పక్షపాతంగా ప్రభుత్వ అధికారులు విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విడతల వారీ పద్ధతిలో జరిగిందని రాబోవు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన పేద వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి ఇప్పిస్తారని, ఎక్కడైనా పొరబాట్లు జరిగితే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇలాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిష్పక్షపాతంగా నిర్మిస్తున్న ప్రభుత్వానికి సహకరించాలని ప్రతిపక్షాలకు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మం-నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం.

ఖమ్మం, అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:



ఖమ్మం-నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గురించి రఘునాథపాలెం మండల పార్టీ పత్రికా సమావేశం జరిగింది. అందులో ఖమ్మం నియోజకవర్గం ఇన్చార్జి రాయల నాగేశ్వరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను ఓటర్ ఎన్రోల్మెంట్ చేయుటకు ఆ గ్రామంలో ఉన్న సర్పంచ్లు,ఆ గ్రామశాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అందరూ పాల్గొని ప్రతి ఒక్క ఓటర్ని విజయవంతంగా ఎన్రోల్మెంట్ పూర్తి చేయాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం మొత్తాన్ని నవంబర్ ఒకటో తారీకు వరకు విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశిస్తూ అదేవిధంగా మండలంలో ఒక ఆరు ఎన్రోల్మెంట్ సెంటర్లను పెట్టడం జరిగింది. 1.వి వెంకటాయపాలెం, 2. రఘునాథపాలెం ఆపిల్ సెంటర్, 3. మంచుకొండ సెంటర్, 4.కోయచేలక, 5. ఈర్లపూడి, 6.రఘునాథపాలెం ఎంపీడీవో ఆఫీస్, ఇలా 6 సెంటర్లు మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని విజయవంతంగా ఎన్రోల్మెంట్ పూర్తి చేసి వచ్చే ఎలక్షన్లో వారిని నడిపించి మన కాంగ్రెస్ పార్టీ యొక్క సత్తా ఏంటో చూపించి మన కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని మన కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ ఈ ఎలక్షన్ ని చాలా చాలెంజ్ గా తీసుకొని రెండు ఎమ్మెల్సీలను గెలిపించి మన ప్రభుత్వానికి కానుక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల అధ్యక్షులు కెలోత్ దేవ్ సింగ్, పువ్వాడ ఉదయ్ నగర్ సర్పంచ్ సిద్దయ్య, సూర్య తండ సర్పంచ్ భూక్యా సక్రి మంగీలాల్, కొర్లబోడు సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్, పరకల బొడుతండా గ్రామ అధ్యక్షులు ధరావత్ రామ్మూర్తి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ కోటేష్ నాయక్, జరపల శీను, పాలపు సత్యనారాయణ, చల్లగుండ్ల శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువుకు బుగ్గ వాగు నీళ్లు సుకురావడమేలక్ష్యం - కాంగ్రెస్ నాయకులు గుడిపూడి.



**కారేపల్లి అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలంలోని గేట్ కారేపల్లి గ్రామ పెద్ద చెరువుకు బుగ్గ వాగు నీళ్లు తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గురువారం మాట్లాడుతూ.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో లక్ష్య సాధనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, గార్ల ముసి వాగు నుంచి కొండలమ్మ చెరువుకు వచ్చే నీటిని గేట్ కారేపల్లి పెద్ద చెరువుకు మళ్లించే అవకాశాలను కూడా పరిశీలించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ రెండు మార్గాల్లో నీటి లభ్యత, సాంకేతిక సాధ్యాసాధ్యాలను సంబంధిత అధికారులతో పరిశీలింపజేసి, గ్రామ పెద్ద చెరువుకు నీళ్లు తీసుకురావడానికి ప్రయత్నించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయించి, ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే గేట్ కారేపల్లి గ్రామ రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎంఎన్ స్టీల్ వుడ్ డోర్స్ షోరూమ్ ప్రారంభం.

ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:



ఖమ్మం ఖానాపురం హవేలిలోని మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎన్ స్టీల్ వుడ్ డోర్స్ షోరూమ్ను ప్రముఖ కవి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ యాకూబ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ అధునాతనమైన టెక్నాలజీతో స్టీల్, వుడ్ డోర్లు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. షోరూమ్ నిర్వాహకులు షేక్ రఫీ కేరళ, షేక్ మహమ్మద్ పాషా, షేక్ అఫ్రిది మాట్లాడుతూ ఖమ్మంలో ఇది రెండో బ్రాంచ్ అని తెలిపారు. అందరికీ సరసమైన ధరలలో, అన్ని సైజులలో డోర్లు లభిస్తాయని తెలిపారు. కస్టమర్లు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని తమకు సహకరించాలని కోరారు.

# వనరుల సంరక్షణ- అందరి బాధ్యత.

- ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం.
- పర్యావరణ పరిరక్షణ ప్రధాన లక్ష్యం ఏవో అశోక్, సర్పంచి దండు ప్రవీణ్.





**కారేపల్లి అక్టోబర్22 మీ వార్త ప్రతినిధి:** వనరులను సంరక్షించేందుకు సమిష్టిగా అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పర్యావరణ పరిరక్షణ ప్రధాన లక్ష్యం అని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ అ ప్పాయి గూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ లు అన్నారు. మండల పరిధిలోనిఅప్పాయిగూడెం గ్రామ పంచాయతీలో అమృత్ సరోవర్ చెరువు వద్ద వారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం, రైతులకు ఎల్నీనోపై అవగాహన నిర్వహించారుభారత ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ కంపేర్ ఆరు కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు “అమృత్ సరోవర్” వద్ద ఒకరోజు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత డ్రైవ్, స్వచ్ఛంద శ్రమదానం, మొక్కలు నాటడం, పరిసరాల అభివృద్ధి, నీటి వనరుల పునరుజ్జీవనం మరియు వాటి సమర్థవంతమైన నిర్వహణపై దృష్టి సారించారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడటంతో పాటు, నీటి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎల్నీనో ప్రభావాల వల్ల వాతావరణంలో వచ్చే మార్పులు, వ్యవసాయంపై వాటి ప్రభావం, సాగులో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అందుబాటులో ఉన్న వ్యవసాయ సలహాలను పాటించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణతో పాటు రైతులకు వ్యవసాయ సంబంధిత అవగాహన కల్పించే కార్యక్రమాలను కొనసాగించేందుకు గ్రామ పంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ సుధీర్ ఏ ఈ ఓ మున్నీ వార్డు సభ్యులు కుంజా కృష్ణ ప్రసాద్ , రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాళిపేరు వంతెన నుంచి పాత చర్ల శివారు వరకు వరకు అభివృద్ధి పనులు చేపట్టాలి.

- సెంటర్ లైటింగ్, మురుగు కాలువలు, సీసీ రహదారులు ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేసిన కాపుల శారద.

చర్ల అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేశవాపురం పంచాయతీ పరిధిలోని రహదారి వెంట మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. దుమ్ముగూడెంలో గురువారం నిర్వహించిన కొమురం భీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి సీతక్కను కేశవాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కాపుల శారద కలిసి గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. చర్ల మండలంలోని తాళిపేరు వంతెన సమీపం నుంచి పాత చర్ల శివారు వరకు సుమారు ఆరు కిలోమీటర్ల మేర రహదారి వెంట సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాత్రి వేళల్లో ప్రయాణికులు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీధి దీపాల సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో మురుగునీటి సమస్య పరిష్కారానికి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ప్రజల రాకపోకలకు అనుకూలంగా సీసీ రహదారుల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు, వాహనదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చి, కేశవాపురం పంచాయతీ పరిధిలోని సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కాపుల శారద మంత్రి సీతక్కను కోరారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలి: గ్రామాల్లో రహదారులు, వీధి దీపాలు, మురుగు కాలువలు వంటి కనీస సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు అందుతాయని, సంబంధిత అధికారులు ఈ సమస్యలపై దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మంగాపురం తండాలో సైన్ బోర్డుల పే వేరే వ్యక్తిగత పోస్టర్ల ఏర్పాటుపై గ్రామస్తుల ఆవేదన.

- ప్రజలకు ఉపయోగపడే బోర్డుల స్థానంలో వ్యక్తిగత పోస్టర్లు సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తుల విజ్ఞప్తి.

నేలకొండపల్లి అక్టోబరు 22 మీ వార్త ఆర్ సి:




నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామ శివారులో ప్రజల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన సైన్ బోర్డులను పేరులను తప్పించి వాటి స్థానంలో వ్యక్తిగత పోస్టర్లు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు, అటువైపు రాకపోకలు సాగించే ఇతర గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడేలా ఏర్పాటు చేసిన సైన్ బోర్డుల పేర్లను తొలగించి వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకోవడం వల్ల రహదారిపై ప్రయాణించే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన బోర్డులను వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించు కోవడం సమంజసం కాదని పేర్కొంటున్నారు.

ఈ విషయంపై ఇప్పటివరకు సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. మంగాపురం తండా గ్రామపంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు ఈ అంశంపై దృష్టి సారించాలని కోరుతున్నారు. సైన్ బోర్డుల పేర్లను తొలగించి, వాటి స్థానంలో వ్యక్తిగత పోస్టర్లు పేరులను ఏర్పాటు చేసిన విషయాన్ని పరిశీలించి, బాధ్యులకు నోటీసులు జారీ చేయడంతో పాటు, గతంలో ఉన్న సైన్ బోర్డులను తిరిగి ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రజా ప్రయోజనాలే ప్రాధాన్యంగా ఉండాలి.**

సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలనే ఉద్దేశంతో పలువురు తమ సొంత ఖర్చులతో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతుంటారని, అలాంటి ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడకూడదని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. రహదారుల పక్కన ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బోర్డులను వారి వ్యక్తిగత అవసరాలకు వినియోగించు కోవడం వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొంటున్నారు. ప్రజలకు ఉపయోగపడే సౌకర్యాలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇతరులకు ఇబ్బందులు కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని కోరుతున్నారు.

**అధికారులు తక్షణమే స్పందించాలి.**

మంగాపురం తండా గ్రామ శివారులో చోటుచేసుకున్న ఈ విషయంపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, వాస్తవాలను నిర్ధారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజలకు ఉపయోగపడే సైన్ బోర్డులను పేరులను పునరుద్ధరించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి.

- ప్రజాస్వామ్య బలోపేతానికి పట్టభద్రులు భాగస్వాములు కావాలి.
- బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు.

నేలకొండపల్లి అక్టోబర్ 22 మీ వార్త ఆర్ సి:



ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు భాగస్వామి కావాలని భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. బీజేపీ ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటు నమోదు ఆవశ్యకతను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఎంతో అవసరమన్నారు. సమాజ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలిపారు.

మండలంలోని అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరూ తమ విలువైన ఓటు హక్కును నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. పట్టభద్రుల ఓటు నమోదు ద్వారా విద్యావంతులకు ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాన్ని తెలియజేసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన పట్టభద్రులు సంబంధిత నిబంధనల ప్రకారం ఓటు నమోదు చేసుకోవడంతో పాటు, తమకు తెలిసిన ఇతర పట్టభద్రులకు కూడా ఈ విషయాన్ని తెలియజేసి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని, దేశ అభివృద్ధి పట్ల బాధ్యత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ సూచించారు. సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు మన్నే కృష్ణారావు, కార్యక్రమ మండల కో-కన్వీనర్ సయ్యద్ మోహినుద్దీన్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న

**నేలకొండపల్లి అక్టోబర్ 22 మీ వార్త ఆర్ సి:**

నేలకొండపల్లి తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని నేలకొండపల్లి మండలంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ ఓబీసీ మోర్చా నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు నేలకొండపల్లి బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. పండుగ సాయన్న తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన వ్యక్తి అని పేర్కొన్నారు. ప్రజలను దోపిడీ చేస్తున్న దొరలు, దేశ్‌ముఖ్‌లు, అధికారులతో పాటు సంపన్నుల నుంచి ఆస్తులను స్వాధీనం చేసుకొని పేదలకు పంచిపెట్టిన ప్రజానాయకుడిగా ఆయన



గుర్తింపు పొందారని తెలిపారు. ఈ కారణంగానే పండుగ సాయన్నను తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పిలుస్తారని అన్నారు. పండుగ సాయన్న కేవలం ధనవంతుల నుంచి సంపదను తీసుకొని పేదలకు పంచిపెట్టడానికే పరిమితం కాలేదని, ఆనాటి నిజాం పాలనలోని నిరంకుశ అధికారాలను ప్రశ్నిస్తూ, అధికారులను ఎదిరించి తనదైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నించారని సుధాకర్ వివరించారు. బహుజనుల ఆధారంగా ప్రత్యామ్నాయ పాలనా వ్యవస్థను స్థాపించాలనే లక్ష్యంతో ముందుకు సాగారని పేర్కొన్నారు.

ఆధిపత్య శక్తులుగా ఉన్న దేశ్‌ముఖ్‌లు, కరణాలు, పటేళ్లు, భూస్వాములు కలిసి పన్నిన కుట్రల కారణంగా ఆనాటి నిజాం ప్రభుత్వం ద్వారా పండుగ సాయన్నను హత్య చేయించారని సుధాకర్ ఆరోపించారు. నిజాం పాలనలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగినవని అన్నారు. పండుగ సాయన్న జయంతిని నిర్వహించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా మండల కన్వీనర్ సూరెపల్లి జ్ఞానరత్నం, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత పాటించాలి.

**- అర్హులైన పేదలందరికీ న్యాయం చేయాలి.. లాటరీ పద్ధతిలో ఇళ్లు కేటాయించాలి.**

**- ఖమ్మం ధర్నా చౌక్‌లో ఆందోళనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి.**

**నేలకొండపల్లి అక్టోబర్ 22 మీ వార్త ఆర్ సి:**

ఖమ్మం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత లోపించిందని, కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి విమర్శించారు. అర్హులైన పేదలందరికీ న్యాయం జరిగేలా ఇళ్ల కేటాయింపులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో పక్షపాత వైఖరిని విడనాడాలని కోరుతూ ఖమ్మం కలెక్టరేట్ సమీపంలోని ధర్నా చౌక్‌లో నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం, పేదల ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరినీ సమానంగా చూడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారే ప్రజలు అన్నట్లుగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. ఇళ్ల కేటాయింపుల్లో రాజకీయాలకు తావులేకుండా నిజమైన అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.





కొద్ది రోజుల క్రితం పాలేరు నియోజకవర్గానికి చెందిన సర్పంచ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేసి, లాటరీ పద్ధతిలో ఇళ్లను కేటాయించాలని కోరినట్లు వెల్లడించారు. ఈ విధానం ద్వారా కేటాయింపుల్లో పారదర్శకత పెరిగి, అర్హులైన పేదలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాటంలో వెనకడుగు వేసేది లేదని కందాళ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# ఘనంగా డాక్టర్ రమాకాంత్--డాక్టర్ శిరీష నిశ్చితార్థ వేడుకలు.

**- వైరా మండలం, స్థానాల లక్ష్మీపురంలో వైభవంగా నిత్య తాంబూలాల కార్యక్రమం.**

**ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త అర్ సి:**

ఖమ్మం జిల్లా వైరా మండలంలోని స్థానాల లక్ష్మీపురం గ్రామంలో డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శిరీషల నిశ్చితార్థ వేడుకలు, నిత్య తాంబూలాల కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. వైదిక సంప్రదాయాల ప్రకారం వేదమంత్రాల నడుమ జరిగిన ఈ వేడుకలో ఇరు కుటుంబాల సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన తమటం రఘునందన్ కుమారుడు డాక్టర్ రమాకాంత్‌కు, ఖమ్మం జిల్లా వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన మల్లు శేషయ్య కుమార్తె డాక్టర్ శిరీషతో నిత్య తాంబూలాల కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాల పెద్దలు వధూవరులను ఆశీర్వదించి, వారి భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేటకు చెందిన తమటం రఘుపతి, స్థానాల లక్ష్మీపురానికి చెందిన మల్లు ప్రసాద్‌తో పాటు తమటం కృష్ణయ్య, తమటం తిరుపతయ్య, డాక్టర్ చలం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే స్థానాల లక్ష్మీపురం గ్రామ పెద్దలు మల్లు మట్టయ్య, సర్పంచ్ నూతి వెంకటేశ్వరరావు, తలారి నరసింహారావు, భాస్కర్ మొగులూరు సత్యం వాశెట్టి ప్రసాద్ గోపాల దాసు చెన్నయ్య సత్యనారాయణ సన్నిధి ఆంజనేయులు ఇరు కుటుంబాల బంధువులు వేడుకల్లో పాల్గొని డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శిరీషలను ఆశీర్వదించారు. ఇరు కుటుంబాల సభ్యుల సమక్షంలో వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా పెద్దలు వధూవరులు డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శిరీషలను ఆశీర్వదిస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, కుటుంబాలకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. నూతన జీవితంలో పరస్పర ప్రేమానురాగాలతో ఆదర్శ దంపతులుగా నిలవాలని పెద్దలు తమ ఆశీస్సులు అందజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి.

**- అర్హులైన పేదలకు న్యాయం చేయాలి బిఆర్ఎస్ పార్టీ, వామపక్షాల డిమాండ్.**

**- ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్, వామపక్ష పార్టీల మహాధర్నా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నేతల ఆగ్రహం.**

**ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

వేలాదిగా తరలివచ్చిన అఖిలపక్ష నాయకులు, కార్యకర్తలతో నిండిపోయిన కలెక్టరేట్ పరిసరాలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేదలకు న్యాయం చేయాలని, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షతన జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్, మాజీ శాసనసభ్యులు సంత వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, సిపిఐ ఎంఎల్ - మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి.వై పుల్లయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బందారు ఐలయ్య, మరియు అఖిలపక్ష ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, వామపక్ష పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం





అనుసరిస్తున్న విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహా ధర్నాలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సరికాదని, అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాల అమలులో అన్ని వర్గాల అర్హులకు ప్రాధాన్యత కల్పించిందని నాయకులు గుర్తుచేశారు. గతంలో అనుసరించిన పారదర్శక విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను తప్పనిసరిగా గ్రామసభల ద్వారానే చేపట్టాలని స్పష్టం చేశారు. మహాధర్నాలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వివిధ గ్రామాలు, మండలాల వారీగా అర్హులైనప్పటికీ ఇళ్లు మంజూరు కాని పేద లబ్ధిదారుల ఫోటోలు, వివరాలను ప్రదర్శించారు. మహాధర్నాలో ప్రధానడిమాండ్లు ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారులను గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలి. తక్షణమే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి. గతంలో ఇందిరా ఆవాస్ యోజన, ఆర్‌సీహెచ్ పథకాల కింద మంజూరై, బిల్లులు అందక అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలి. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పెండింగ్ ఫైనల్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి. మహా ధర్నా అనంతరం బిఆర్ఎస్ పార్టీ మరియు వామపక్ష పార్టీల నాయకులు సంయుక్తంగా ర్యాలీగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామాల వారీగా అర్హులైన పేద లబ్ధిదారుల వివరాలను, వారి ఫొటోలతో సహా వినతిపత్రానికి జతచేసి అందజేశారు. అర్హత ఉన్నప్పటికీ ఇళ్లు మంజూరు కాని ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ మహాధర్నాలో బిఆర్ఎస్, వామపక్ష పార్టీల నాయకులు, ఖమ్మం జిల్లా సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అర్హులైన ఇళ్ల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామేపల్లి లో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలి.

**- క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తే క్రీడా సామాగ్రిని అందిస్తా.**

**- ఎన్ఆర్ఐ, బిజెపి రాష్ట్ర నాయకులు ధరావత్ మోహన్ నాయక్.**

**కామేపల్లి అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి :**



మండల కేంద్రమైన కామేపల్లి తో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో క్రీడాకారుల సౌకర్యార్థం ప్లే గ్రౌండ్ లను ఏర్పాటు చేయాలని ఎన్ ఆర్ ఐ, బిజెపి రాష్ట్ర నాయకులు ధరావత్ మోహన్ నాయక్ గురువారం కోరారు. ప్లే గ్రౌండ్ లు లేక క్రీడాకారులు, విద్యార్థులు, యువజనులకు ఆటలు ఆడుకోవడానికి అవకాశం లేకపోవడం, వాకింగ్ చేయడానికి కూడా సరైన మైదానం లేక పెద్దలు సైతం అనేక ఇబ్బందులు పడుతున్నార ని అన్నారు. ఈ నేపథ్యంలో ప్లే గ్రౌండ్ లను ఏర్పాటుచేసి క్రీడాకారులను క్రీడల పట్ల ప్రోత్సహించాలని, క్రీడల అభివృద్ధికి పాటుపడాలని ఈ విషయంలో ఎంపీడీవో, తాసిల్దార్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ప్లే గ్రౌండ్ లను ఏర్పాటు చేస్తే తాను వితరణగా క్రీడా సామాగ్రి, ఆట వస్తువులు, అవసరమైన ఇతర పరికరాలను వితరణ గా అందజేస్తానని మోహన్ నాయక్ తెలిపారు.

## కామేపల్లి మండలం లో 60 శాతం నమోదైన ఎమ్మెల్సీ ఓట్లు.

**- జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య.**

**కామేపల్లి, అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఆదేశాల మేరకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యు లు కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి సూచనలతో కామేపల్లి మండలం లో గత నెల 9 నుండి గురువారం వరకు పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియ 60 శాతం పూర్తి అయింది. అందులో భాగంగా మూడు గ్రామ పంచాయతీలలో అత్యధి కంగా తాళ్లగూడెం, పొన్నెకల్, లాల్య తండా 90 శాతం పూర్తి చేశారు. ఈ ఓట్ల నమోదు ప్రక్రియ ను నమోదు చేయించడంలో పంచాయతీల సర్పంచ్లు, ఉపసర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మా లపాటి సత్యనారాయణ, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావుసింగ్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్ల వేణు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆలోత్ మోహన్, మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య , రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాలోత్ ప్రేమ్ కుమార్, మండల మాజీ యూత్ అధ్యక్షులు దేవండ్ల రామకృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికోల్లు సైదులు, కాంగ్రెస్ నాయకు లు నల్లమోతు వెంకట నరసయ్య, అజ్మీర శివ, భూక్య శ్రీరాములు, బోడ రాజేష్, సతీష్, కోలెం రమేష్, ధరావత్ సంతోష్, విశ్వనాథం, బానోత్ చిట్టిబాబు, బొందల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యకలాపాల వారిగా లాభనష్టాలను సరి చూసుకోవాలి.

**- సొసైటీలు నిర్వహిస్తున్న అన్ని ఖాతాల బ్యాంక్ బ్యాలెన్స్ వివరాలు సమర్పించాలి.**

**- ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్.**

**భద్రాచలం అక్టోబర్ 22 మన మీ వార్త:** గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేయుచున్న ఐటీడీఏ లోని వివిధ శాఖలు గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.ఎం సంతోష్ ఆదేశాలు అలాగే ఐటీడీఏ పీవో బి.రాహుల్ సూచనల మేరకు సంక్షేమ పథకాల అమలు మరియు వాటి ఖర్చుల వివరాలు ప్రతిపాదనలు తయారు చేసి ఈ నెల 28వ తేదీ వరకు ఐటీడీఏ కార్యాలయానికి సమర్పించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. గురువారం కార్యాలయంలో ని తన ఛాంబర్ లో జిసిసి అధికారులు ఆడిట్ బృందంతో కలిసి జిసిసి సొసైటీల పనితీరు మూడు సంవత్సరాల సొసైటీ కార్యకలాపాల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిసిసి ఆధ్వర్యంలో నడపబడుతున్న సొసైటీలు మారుమూల ప్రాంత గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, సొసైటీల ద్వారా నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి ప్రణాళికలు తయారుచేసి ఐటిడిఏ కార్యాలయానికి సకాలంలో సమర్పించాలని, జిసిసి మేనేజర్లు గత మూడు సంవత్సరాల నుండి మీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యకలాపాల వారీగా లాభనష్టాలను లెక్కించి సొసైటీల ఆర్థిక స్థితి గత పై నివేదికలు తయారు చేసుకోవాలని, సెప్టెంబర్ 2026 నాటికి హాస్టల్ బకాయిలను ఏటీడీవోలు మరియు గురుకులాల ప్రిన్సిపాల్ తో సరిచూసుకోవాలని అన్నారు. సొసైటీలు నిర్వహిస్తున్న అన్ని ఖాతాల బ్యాంక్ బ్యాలెన్స్ వివరాలను తప్పులు లేకుండా సరిచూసుకొని నివేదికలు ఐటీడీఏ కార్యాలయానికి సమర్పించాలని అన్నారు. మీరు సమర్పించిన నివేదికలను ఆడిటర్ పరిశీలించిన తరువాత పిఒకి నివేదికలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంజిసిసి రామానందం, జిసిసి మేనేజర్ జయరాజ్, మరియు ఆడిట్ అధికారులు డివిజన్ జిసిసి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ వైసిపి ఎంపీపీ అభ్యర్థిగా కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు నామినేషన్..

**ఘనంగా సత్కరించిన పార్టీ శ్రేణులు**

**దేవనకొండ:** దేవనకొండ మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు.?నామినేషన్ కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు దివాకర్ నాయుడికి అభినందనలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.?ఈ సందర్భంగా దివాకర్ నాయుడు మాట్లాడుతూ.. దేవనకొండ మండలంలో వైఎస్సార్‌సీపీకి, తమ కుటుంబానికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉందని, ప్రజల ఆదరణతో ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌ల నియామకం.

**ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌చార్జ్‌లను ప్రకటించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.తెలంగాణ భవన్‌లో ఈరోజు నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం అనంతరం ఇన్‌చార్జ్‌ల పేర్లను ప్రకటించారు. సంబంధిత నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లే బాధ్యతలను ఇన్‌చార్జ్‌లకు అప్పగించారు.

KHAMMAM

| | | |
|---|---|---|
| 1 | PINAPAKA (ST) | Shri Dindigala Rajendar |
| 2 | YELLANDU (ST) | Shri Chada Kishan Reddy |
| 3 | KHAMMAM | Shri T Ravinder Rao |
| 4 | PALAIR | Shri Tata Madhu, MLC |
| 5 | MADHIRA (SC) | Shri Nama Nageshwar Rao, Ex MP |
| 6 | WYRA (ST) | Shri RJC Krishna |
| 7 | SATHUPALLE (SC) | Shri Kurakula Nagabushanam |
| 8 | KOTHAGUDEM | Shri Vaddiraju Ravichandra, MP |
| 9 | ASWARAOPETA (ST) | Shri Uppala Venkata Ramana |
| 10 | BHADRACHALAM (ST) | Shri Ravalapalli Ram Prasad |

# టిడిపి కార్యాలయంలో ఘనంగా పండగ సాయన్న జయంతి.



**ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ ప్రజా వీరుడుగా రాబిన్ హుడ్ గా పేరుగాంచిన పోరాటయోధుడు పండగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు బోయిన వెంకన్న ముదిరాజ్ చేతుల మీదుగా సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లతో ఘనంగా నివాళులర్పించారు,అనంతరం ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర మాట్లాడుతూ పెత్తందారులు, భూస్వాములు, జమీందారీ వ్యవస్థతో పాటు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్, తెలంగాణ ప్రజల అణచివేతను ఎదిరించి పోరాడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలిపారు. వీరితోపాటుగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాశబోయిన అనంత రాములు, పిట్టల నాగేశ్వరావు, మావిడి వెంకటేశ్వర్లు, కూచిపూడి జై, తాడిశెట్టి ఉపేందర్, కర్నాటి సీతారాములు, నాగండ్ల లక్ష్మణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన గుజ్జర్లపూడి రాంబాబు.





**కామేపల్లి అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు,శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య ఆదేశాల మేరకు కామేపల్లి మండలం లో ఉచిత ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు గురువారం ప్రారంభించారు. కాంగ్రెస్ పట్టబద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టభద్రుల కొరకు ఓటు నమోదు (కేంద్రాలు) గోవింద్రాల లో రుక్కితండా, కొత్త లింగాల, పండితాపురం,బర్లగూడెం లో గరిడేపల్లి,పొన్నెకల్, నెమలిపురి,కామేపల్లి లో ఊట్కూరు,ఆర్కేపురం, కెప్టెన్ బంజర, మద్దులపల్లిలో లాల్య తండా,జగన్నాథ్ తండా, బాసిత్ నగర్ గ్రామాలలో ఉచితంగా పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పట్టభద్రులు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగిం చుకోవాలని ఈ సందర్భంగా గుజ్జర్లపూడి రాంబాబు కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్,కాంగ్రెస్ జిల్లా నాయకులు తోటకూరి శివయ్య,ఓబీసీ జిల్లా అధ్యక్షులు, టీపీసీసీ మెంబర్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,డైరెక్టర్లు,సర్పం చులు, ఉప సర్పంచ్ లు,వార్డు మెంబర్లు, గ్రామ అధ్యక్షులు,గ్రామ పెద్దలు,పట్టభద్రులు పాల్గొన్నారు.

# అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి: తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్ :** త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులు విస్తృత అవగాహన కల్పించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 6వ తేదీ వరకు గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. కాలనీలు, బస్తీలతో సంబంధం లేకుండా అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదుకు ప్రోత్సహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ బాధ్యతగా వ్యవహరించి నమోదు ప్రక్రియపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించిన పార్టీ నాయకులను తలసాని అభినందించారు.

# హోసూర్ గ్రామం లో కూటమి తరపున బిజెపి బ్రహ్మయ్య నామినేషన్ దాఖలు

**పత్తికొండ :** పత్తికొండ మండల పరిధిలోని హోసూర్ గ్రామంలో ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ల పర్వం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా, హోసూర్ గ్రామం నుండి కూటమి ప్రభుత్వం తరపున ఎంపీటీసీ-1 అభ్యర్థిగా బిజెపి బ్రహ్మయ్య అధికారికంగా తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.

# చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి అండగా పదో తరగతి స్నేహితులు.

- మిత్రుడి కుమార్తె ఉన్నత చదువుల కోసం రూ.70 వేల ఆర్థిక సహాయం.

**చర్ల అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

చిన్ననాటి స్నేహాన్ని చాటుకుంటూ, ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచారు 1989--1990 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు. తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు చింతూరి మహాలక్ష్మి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి తోడుగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ఆయన కుమార్తె ఉన్నత విద్యకు ఆటంకం కలగకుండా ఉండేందుకు మిత్రులందరూ కలిసి రూ.70 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చింతూరి మహాలక్ష్మి నారాయణ కుమార్తె ప్రస్తుతం ఔషధ తయారీ విద్యలో మూడో సంవత్సరం చదువుతోంది.
కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి మృతి చెందడంతో ఆమె చదువుకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులందరూ మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. తమ చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో అందరూ కలిసి విరాళాలను సేకరించి రూ.70 వేల మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.
గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీవీఎస్ఎల్ నరసింహారావు, చింతూరి వెంకట్రావు చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. మిత్రుడి కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయాన్ని అందించినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు.

**స్నేహానికి నిలువెత్తు నిదర్శనం.**

చదువుకునే రోజుల్లో ఏర్పడిన స్నేహబంధం కాలం గడిచినా చెక్కుచెదరదని ఈ సంఘటన మరోసారి నిరూపించింది. చిన్ననాటి నుంచి కలిసి చదువుకున్న మిత్రుడు తమ మధ్య లేకపోయినా, ఆయన కుటుంబానికి అండగా నిలవడం ద్వారా తమ స్నేహాన్ని చాటుకున్నారు. ముఖ్యంగా తండ్రిని కోల్పోయిన బాధలో ఉన్న కుమార్తె చదువుకు చేయూతనివ్వడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.
విద్యార్థిని చదువు పూర్తిచేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తన తండ్రి ఆశయాలను నెరవేర్చాలని మిత్రులు ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆమె చదువు మధ్యలో ఆగిపోకూడదనే సదుద్దేశంతో అందించిన ఈ సహాయం కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చింది. ఆపదలో ఉన్నవారికి తోడుగా



నిలవడమే నిజమైన స్నేహానికి అర్థమని ఈ పూర్వ విద్యార్థులు తమ సేవా కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.
ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఆంజనేయులు, ఆర్.ఎస్. శ్రీను, ఎడారి గణపతి, సీహెచ్. మధు, పానుగంటి శ్రీను, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, గోసుల నరసింహారావు, కుర్ల రాము, మైప తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల సేవాభావాన్ని పలువురు అభినందించారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి.

- చర్ల దుమ్ముగూడెం మండలాలను శాశ్వత కరువు మండలాలుగా గుర్తించాలి.
- సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు డిమాండ్.

**చర్ల అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, పూర్తి ఏజెన్సీ ప్రాంతాలైన చర్ల, దుమ్ముగూడెం మండలాలను శాశ్వత కరువు మండలాలుగా గుర్తించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కామ్రేడ్ ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చర్ల మండల కేంద్రంలో కరువు పరిస్థితులపై నిర్వహించిన ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆవునూరి మధు మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వర్షపాతం గణనీయంగా తగ్గిందని, దాదాపు 70 శాతం మేర వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా అనేక ప్రాంతాల్లో రైతులు పంటలు సాగు చేయలేకపోయారని, సాగు చేసిన పంటలకు సైతం సరైన నీరు అందక దిగుబడులు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం కూడా పంటలకు నీరు అందకపోవడానికి మరో కారణమని అన్నారు.

**ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న ఆదివాసీలు.**

కరువు పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు లేక ఆదివాసీ కుటుంబాలు జీవనోపాధి కోసం ఇబ్బందులు పడుతున్నాయని మధు అన్నారు. ఆదివాసీల పేరుతో సంఘాలను ఏర్పాటు చేయించి, వాటి ద్వారా ఇసుక అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇసుకపై ఆదివాసీలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను అమలు చేయాలని, ఇసుక రవాణా, వ్యాపారం ద్వారా ఉపాధి పొందే అవకాశాలను స్థానిక ఆదివాసీలకు కల్పించాలని డిమాండ్ చేశారు.




**సాగు భూములపై అక్రమ కేసులు ఆపాలి.**

రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూముల విషయంలో అటవీ శాఖ అధికారులు అక్రమ కేసులు నమోదు చేయడం, అరెస్టులకు పాల్పడటం వంటి చర్యలను నిలిపివేయాలని ఆవునూరి మధు కోరారు. ఆదివాసీల భూములకు రక్షణ కల్పించడంతోపాటు వారి జీవనోపాధికి భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.

**సీతారామ ప్రాజెక్టు నీటిని జిల్లాలోని ప్రతి ఎకరానికీ అందించాలి.**

సీతారామ ప్రాజెక్టు మొదటి సమగ్ర ప్రాజెక్టు నివేదిక నుంచే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి ఎకరానికీ సాగునీరు అందించాలని అనేకసార్లు మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని మధు విమర్శించారు. గోదావరి నది సమీపంలో ఉన్నప్పటికీ జిల్లాలోని అనేక ప్రాంతాల రైతులు సాగునీరు లేక పంటలు పండించలేని పరిస్థితి నెలకొందని అన్నారు. తాగునీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రాజెక్టు నీటిని సక్రమంగా వినియోగించి జిల్లాలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితులను అంచనా వేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సూచించారు.

**తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించాలి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులపై అధికారులు తక్షణమే స్పందించాలని ఆవునూరి మధు కోరారు. జిల్లావ్యాప్తంగా పంట నష్టం, వర్షపాతం లోటు, తాగునీరు, సాగునీటి కొరత, ఉపాధి సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. నివేదిక ఆధారంగా జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించడంతోపాటు చర్ల, దుమ్ముగూడెం మండలాలను శాశ్వత కరువు మండలాలుగా గుర్తించాలని కోరారు. కరువు కారణంగా నష్టపోయిన రైతులకు, ఉపాధి కోల్పోయిన ఆదివాసీ కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ఆందోళనల్లో ప్రజలు, రైతులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్, చర్ల మండల కార్యదర్శి సంతపురి సురేష్, దుమ్ముగూడెం మండల కార్యదర్శి జోగారావు, నాయకులు గొంది ముయన్న, మట్ట నరసింహారావు, చిలకమ్మ, జానకి, రామకృష్ణ, ప్రసాదు, కొండస్వామి, అబ్బురం, సోనూ తదితరులు పాల్గొన్నారు.

# తేగడలో వైభవంగా విజయదశమి వేడుకలు.

- జమ్మిచెట్టు పూజలు.. అమ్మవారి చీరల వేలం.. లక్కీ డ్రాలో విజేతలకు బహుమతులు.
- వీధివీధినా అమ్మవారి ఊరేగింపు.. గంగమ్మ ఒడికి అమ్మవారికి వీడ్కోలు.

**చర్ల అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలోని శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల చివరి రోజైన విజయదశమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, జమ్మిచెట్టు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో, రంగురంగుల వస్త్రాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

**అమ్మవారి చీరల వేలం.**

విజయదశమి సందర్భంగా మధ్యాహ్నం అమ్మవారికి అలంకరించిన చీరల వేలం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ఉత్సాహంగా వేలంపాటలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు పోటీపడ్డారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం లక్కీ డ్రా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులను అందజేశారు.

**లక్కీ డ్రాలో విజేతలకు బహుమతులు.**

లక్కీ డ్రాలో మొదటి బహుమతిగా సెల్‌ఫోన్‌ను బచ్చు రోషన్ సాయి గెలుచుకున్నారు. రెండో బహుమతిగా టీవీని కాండ్రపు సాయి తేజ్ సొంతం చేసుకున్నారు. మూడో బహుమతిగా రేంజర్ సైకిల్‌ను బుర్రం నరసింహారావు గెలుచుకున్నారు. వీరితో పాటు మరో 50 మందికి ప్రోత్సాహక బహుమతులను అందించేలా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. దీంతో గ్రామంలో పండుగ సందడి మరింత పెరిగింది. విజేతలు ఆనందం వ్యక్తం చేయగా, కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఉద్వాసన.**

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాత్రి ఒంటిగంటకు అమ్మవారి ఉద్వాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలు, సంప్రదాయబద్ధమైన ఆచారాలతో నవరాత్రి వేడుకలను ముగించారు. అనంతరం బుధవారం అమ్మవారిని గ్రామంలోని వీధివీధినా, వాడవాడలా ఊరేగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడి లోకి చేర్చి భక్తిపూర్వకంగా సాగనంపారు. మహిళలు, యువత, చిన్నారులు, పెద్దలు అమ్మవారి ఊరేగింపులో పాల్గొని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

**గ్రామమంతా పండుగ వాతావరణం**

తేగడ గ్రామంలో నిర్వహించిన దేవీ నవరాత్రి, విజయదశమి వేడుకలు గ్రామమంతటా పండుగ వాతావరణాన్ని నింపాయి. గ్రామస్తులు, పెద్దలు, చిన్నారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. గ్రామానికి చెందిన దాతలు అందించిన విరాళాలు, గ్రామస్తుల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించిన ప్రత్యేక పూజలు, అమ్మవారి అలంకరణలు, భక్తి కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. విజయదశమి వేడుకలు భక్తుల మధ్య



ఐక్యతను, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని చాటిచెప్పాయి. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. తేగడ గ్రామంలో విజయదశమి వేడుకలు మొట్టమొదటిసారిగా భక్తిభావంతో ముగియడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.

# పేదల పక్షాన నిలిచి పోరాడినద ప్రజా నాయకుడు పండుగ సాయన్న.





- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.
- కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు.

**ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

పేద ప్రజల పక్షాన నిలిచి, అణగారిన వర్గాల కోసం పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. పండుగ సాయన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లాకలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ ప్రజలను దోపిడి చేస్తున్న భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. పండుగ సాయన్న కేవలం సంపన్నుల నుంచి ఆస్తులను తీసుకొని పేదలకు పంచి పెట్టడానికే పరిమితం కాకుండా, ఆనాటి పాలనలోని అధికార వ్యవస్థను ప్రశ్నించి, అధికారులను ఎదిరించారని తెలిపారు. తనదైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రయత్నించారని వివరించారు. ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, అధికారులు, కుల సంఘ నాయకులు ములకలపల్లి సంగమేశ్వర రావు, పిట్టల వెంకట నరసయ్య, రావుల హనుమంతరావు, అనంత రాములు, బైరు హరినాధ బాబు, లింగబోయిన లక్ష్మణ్, పిట్టల నాగేశ్వరరావు ముదిరాజ్, గోల్కొండ అంజయ్య, కొప్పెర జానకి రామయ్య, పొన్నెబోయిన స్వామి, సుంకర శ్రీనివాసరావు, నార్ల శేషయ్య, మామిడి వెంకటేశ్వర్లు, మేడారం వెంకటేశ్వర్లు, కొప్పెర ఉపేందర్, పొదగంటి రాంబాబు, మేకల సుగుణరావు, భద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ కారక పాలిథిన్ కవర్ ప్లేట్లలో భోజనం తినవద్దు.

- ప్లాస్టిక్ గ్లాసుల లో వేడి నీరు తాగ వద్దు.

**కొత్తగూడెం అక్టోబరు 22 మీ వార్త ఆర్ సి:** ఆరోగ్యమే మహాభాగ్యం మనకి ఆస్తులు లేకపోయినా ఆరోగ్యం ఉంటే కొన్ని కోట్ల డబ్బులు మరియు మనశ్శాంతి సంతోషం మన వద్ద ఉన్నట్టే నని, ప్రతి ఒక్కరూ తమ చుట్టుప్రక్కల ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పచ్చని చెట్ల మధ్యన కాలుష్యం లేని వాతావరణంలో నివసించాలని, భావి భారత పౌరులకు పచ్చని వాతావరణం అందించాలని అదే మనం వారికి ఇచ్చే ఆరోగ్య సంపదని తెలియజేస్తూ, వివిధ ప్రదేశాలలో మరియు వివిధ కళ్యాణ మండపాలలో జరిగే ఫంక్షన్స్ లలో భోజనాలను ప్లాస్టిక్ తో తయారు చేసిన ప్లేట్లలో భోజనాలు వడ్డించి, నీటిని కూడా ప్లాస్టిక్ గ్లాసులు బాటిల్స్ లలో పెట్టటం జరుగుతున్నది,వివిధ ఫంక్షన్లు చేసేవారు తయారు చేసినటువంటి రుచికరమైన శుభ్రమైన ఆహారాన్ని ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లలో వడ్డించటం వలన ఆ ఆహారపు పదార్థాలతో పాటు వారికి తెలియకుండానే ప్లాస్టిక్ ప్లేట్ల రూపంలో ప్రమాదకరమైన విషపు రసాయనాలను వడ్డించడం జరుగుతున్నది, దీనివలన ప్లాస్టిక్ లో ఉన్నటువంటి వివిధ ప్రమాదకరమై నటువంటి రసాయనాలు తినే ఆహారంలో కలిసి శరీరంలోకి వెళ్లి , క్యాన్సర్ వివిధ అనారోగ్య సమస్యలు తలెత్తడం జరుగుతున్నది, చిన్నపిల్లల్లో అయితే బుద్ధి మాంద్యం, శరీర ఎదుగుదల లేకపోవడం, థైరాయిడ్ వివిధ అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి, కాబట్టి ఫంక్షన్లు చేసేవారు ప్రకృతి హితమైన అరటి ఆకులు, మోదుగ, తునికి విస్తరాకులు లేదా స్టీల్ ప్లేట్లు గ్లాసుల లో భోజనాలు పెట్టి మీ బంధుమిత్రుల ఆరోగ్యాన్ని కాపాడాలని మన్ కి బాత్ మొక్కల కె. ఎన్ రాజశేఖర్



ప్రకృతి ప్రేమికుడు అన్నారు. టెంట్ హౌస్ వారు కూడా స్టీల్ ప్లేట్లు గ్లాసులు ప్రకృతి హితమైనటువంటి విస్తరాకులు సప్లై చేయాలని కోరుతున్నారు. ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులు భూమిలో కరిగి. పోవడానికి వందల సంవత్సరాలు పడుతది మరియు భూమి కాలుష్యం అయిపోతది, వర్షపు నీరు భూమిలోకి ఇంకదు, భూమి మట్టి జీవం కోల్పోతుంది అదే విధంగా నీటిలో పడ వేస్తే నీటిలో ఉన్న జల చరాలు తిని చచ్చిపోవటం జరుగుతునది, పశు పక్ష్యాధులు తిని చనిపోతున్నాయి మరియు కాల్చడం వల్ల వాయు కాలుష్యం ఏర్పడుతున్నది కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రకృతి హితమైనటువంటి ప్లేట్లని గ్లాసులని వాడటానికి కృషి చేయాలని ప్రకృతిని సంరక్షించుకోవాలని మొక్కల రాజశేఖర్ కోరుతున్నారు,

# వైరా వైద్య దంపతుల కుమార్తె డాక్టర్ కాపా లోహితకు ఎం.ఎస్. పట్టా.

- చెన్నై శ్రీ రామచంద్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రసూతి, స్త్రీల వైద్య విభాగంలో ఉన్నత విద్య పూర్తి.
- కుటుంబ సభ్యులు, వైరా ప్రాంత ప్రజల హర్షం.

**వైరా ఖమ్మం అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

వైరా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్య దంపతులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ చంద్రకళ కుమార్తె డాక్టర్ కాపా లోహిత వైద్య విద్యలో మరో కీలక మైలురాయిని అధిగమించారు. ప్రసూతి, స్త్రీల వ్యాధుల విభాగంలో శస్త్రచికిత్స నిపుణురాలిగా ఉన్నత విద్యను అభ్యసించిన ఆమె గురువారం మాస్టర్ ఆఫ్ సర్జరీ ఎం.ఎస్. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్నారు. చెన్నైలోని శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఈ ప్రతిష్ఠాత్మక పట్టాను పొందారు.వైద్య రంగంలో ఉన్నత విద్యను అభ్యసించి, ప్రత్యేక వైద్య నైపుణ్యాలను సంపాదించడం ఎంతో కృషి, పట్టుదల, అంకితభావంతో కూడుకున్నది. ఈ నేపథ్యంలో డాక్టర్ కాపా లోహిత సాధించిన విజయం ఆమె వ్యక్తిగత ప్రతిభకు, నిరంతర శ్రమకు నిదర్శనంగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రసూతి, స్త్రీల వ్యాధుల విభాగంలో శస్త్రచికిత్స నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ఆమె ముందడుగు వేశారు. ప్రముఖ వైద్యులైన తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ వైద్య వృత్తిలో ఉన్నత స్థాయికి చేరుకోవడం విశేషంగా నిలుస్తోంది. వైద్య కుటుంబానికి చెందిన ఆమె ఉన్నత విద్యను విజయవంతంగా పూర్తి చేయడం కుటుంబ సభ్యులకు ఆనందాన్ని కలిగించడమే కాకుండా, వైరా పట్టణానికి





కూడా గర్వకారణంగా నిలిచింది.డాక్టర్ కాపా లోహిత సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, వైద్య సేవల ద్వారా సమాజానికి విశేషమైన సేవలందించాలని ఆకాంక్షిస్తున్నారు.వైద్య విద్యలో సాధించిన ఈ విజయం ఆమె భవిష్యత్తు ప్రస్థానానికి బలమైన పునాదిగా నిలవాలని పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

# మహానగరాల్లో భారీగా పెరుగుతున్న అద్దెలు

**హైదరాబాద్ :** దేశంలోని ప్రముఖ ఐటీ, వాణిజ్య మహానగరాలైన హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ఉద్యోగులు, వలస కుటుంబాలకు అద్దె ఇళ్ల నిర్వహణ ఓ పెద్ద పీడకలగా మారుతోంది. కరోనా అనంతరం వర్క్ ఫ్రమ్ హోమ్ నిబంధనలు తొలగిపోయి, దాదాపు అన్ని ప్రైవేట్, ఐటీ కంపెనీలు వర్క్ ఫ్రమ్ ఆఫీస్ ను తప్పనిసరి చేయడంతో ఒక్కసారిగా అద్దె ఇళ్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఇదే అవకాశంగా భావించిన ఇంటి యజమానులు అడ్డగోలుగా అద్దెలు పెంచేయడమే కాకుండా, సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో భారీగా నిధులు దండుకుంటున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, తెల్లాపూర్ వంటి ఐటీ కారిడార్లలో సాధారణ ఫ్లాట్లకు కూడా గతంలో కంటే 30 నుంచి 50 శాతం వరకు అద్దెలు పెంచేశారు. ఇక బెంగళూరు పరిస్థితి మరింత దారుణంగా మారింది. అక్కడ రెండు లేదా మూడు నెలల అద్దెను డిపాజిట్‌గా తీసుకోవడానికి బదులుగా, ఏకంగా 6 నుంచి 10 నెలల అద్దెను ముందస్తు అడ్వాన్స్ లేదా సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించాలని యజమానులు నిబంధనలు విధిస్తున్నారు. ఒక్క ఇల్లు అద్దెకు తీసుకోవాలం టేనే లక్షల్లో అడ్వాన్స్ సొమ్ము సిద్ధం చేసుకోవాల్సి రావడం సగటు మధ్యతరగతి ఐటీ ఉద్యోగి బడ్జెట్‌ను తలకిందులు చేస్తోంది.కేవలం డిపాజిట్లు మాత్రమే కాకుండా, ఖాళీ చేసి వెళ్లే సమయంలో ఇంటి యజమానులు చేసే మెయింటెనెన్స్ కోతలు, డిపాజిట్ సొమ్మును తిరిగి ఇవ్వకుండా వేధించే ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. చిన్నచిన్న కారణాలు చూపిస్తూ డిపాజిట్‌లో సగానికి పైగా సొమ్మును కట్ చేసుకోవడం, పెయింటింగ్, గీతలు పడ్డాయంటూ వేలల్లో కోతలు విధించడంపై సోషల్ మీడియా వేదికగా అద్దెదారులు తమ ఆవేదనను వెళ్లగక్కుతున్నారు. ప్రభుత్వాలు తగిన అద్దె నియంత్రణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్లే యజమానుల రాక్షసానందం, ఏకపక్ష వైఖరి హద్దులు దాటుతోందని వినియోగదారుల హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి.



## బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోం

### మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**కోహెడ :** కోహెడ మండలం, ధర్మసాగర్‌పల్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు.కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆయన పరామర్శించి, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష కార్యకర్తలను కేసులతో భయపెట్టాలని చూడటం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరని, ఉద్యమాల నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీని బెదిరింపులతో అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.అధికారం శాశ్వతం కాదు ప్రజాసేవే అసలైన బాధ్యత. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధించే విధంగా వ్యవహరించలేదని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తాం:బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం ప్రతి కార్యకర్త వెనుక పార్టీ అండగా ఉంటుంది. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తాం. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. సంబంధిత కేసులు చట్టబద్ధంగా కొట్టివేయబడే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్యకర్తలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని సతీష్ కుమార్ స్పష్టం చేశారు.బంధువుల ద్వారా పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం:మండలాల వారీగా బంధువులను ముందుంచి, వారి ద్వారానే ప్రభుత్వ పనులు చేయించే విధానం రాజుల కాలం నాటి పాలనను తలపిస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, నేరుగా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారులను, ప్రజలను పక్కనపెట్టి బంధువుల ద్వారా పాలన సాగించాలనుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

## వనపర్తి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా అదనపు గదిని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి,సునిత రెడ్డి

### పోలీసు శాఖలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంపోలీసు అధికారులు, సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించి, విధుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీమతి డి,సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు.పోలీసు కార్యాలయాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని ఆమె పేర్కొన్నారు. వనపర్తి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన అదనపు గదిని బుధవారం జిల్లా ఎస్పీ డి,సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రారంభించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ విధులను సౌకర్యవంతంగా నిర్వహించేందుకు ఈ గదిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించి, సిబ్బందికి అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కార్యాలయ మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన పోలీసు సేవలను అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఆమె కోరారు. విధుల నిర్వహణలో సమన్వయం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవాభావం అత్యంత ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ గిరిబాబు, వనపర్తి సీఐ సుగంధరత్నం, వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట సీఐ రమేష్, ఆత్మకూరు సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి జిల్లా ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు..

### 144 సి ఆర్ పి సి సెక్షన్ అమలు..

**చాగలమర్రి** ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల సందర్భంగా, నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరగడానికి చాగలమర్రి మండలంలో 144 ఓల్డ్ సి ఆర్ పి సి సెక్షన్ తోపాటు 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని ఎస్సై నాగేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపుగా చేరడం కానీ, అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహించడం, కర్రలు ఇతర ఆయుధాలు తీసుకువెళ్లడం నిషేధించడం అయిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తమ ఓటు హక్కును ఓటరు వినియోగించుకునేందుకు సహకరించాలని కోరారు.

## అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల రూ.25 వేల విరాళం

**గోకవరం :** గోకవరం మండలం కామరాజుపేట దుళ్ల వీధిలో దేవీ నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వహించనున్న, అన్న సమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు రూ.25 వేల విరాళం అందించారు. కామరాజుపేటకు చెందిన యువత దేవీ నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, ఆలయం వద్ద భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించాలని కోరుతూ గోకవరం?తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయంలో కంబాల శ్రీనివాసరావును యువత కోరారు. స్పందించిన కంబాల శ్రీనివాసరావు అన్న సమారాధనకు గాను రూ.25 వేల విరాళాన్ని ఆన్‌లైన్ ద్వారా వారికి అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం గొప్ప సేవాభావానికి నిదర్శనమని, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

## 12 లక్షల ఎకరాల్లో పంట నష్టం

**మెదక్ :** రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించినట్టు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇది కాలం తెచ్చిన కరువు కాదని మేం గతంలో కూడా చాలాసార్లు చెప్పామన్నారు.. ..10 నెలల క్రితమే ఎల్‌నినో వస్తుందని కరువు పరిస్థితులు ఏర్పడుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలను హెచ్చరించారు. కానీ మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోయి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది.. పత్తి లాంటి పంట కనీసం దిగుబడి కాదు.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.పత్తి దిగుబడి బాగా తగ్గిపోయి ఎకరాకు 2-3 క్వింటాళ్లు కూడా రానట్వంటి పరిస్థితి ఉన్నది. పత్తి దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు హరీశ్ రావు.. 10-12 లక్షల ఎకరాల్లో పంటలు బాగా ఎండిపోతున్నాయి. ఇప్పటికే అనేక జిల్లాల్లో ప్రజలు తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పక్క రాష్ట్రాలు ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించాయి. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాలు తక్షణ ఆర్థిక సాయాన్ని ప్రకటించి రైతాంగానికి అందిస్తున్నాయి.

## బిజినెస్

### టెస్లా, స్పేస్‌ఎక్స్ మెగా విలీనం



న్యూయార్క్, అక్టోబర్ 22: ప్రపంచంలో అతిపెద్ద విలీనానికి ముహూర్తం ఖరారైంది. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా, స్పేస్ ఎక్స్ రెండు సంస్థలు విలీనం కాబోతున్నాయి. ఈ రెండు సంస్థలు విలీనమైన తర్వాత ఏర్పడే కొత్త సంస్థ నికర విలువ 3.5 ట్రిలియన్ డాలర్ల స్థాయిలో ఉంటుందని అంచనా. ఈ రెండు కంపెనీలు చిప్ సెట్లు, ఏఐ, ఇతర సాంకేతిక ప్రాజెక్టులను పనిచేస్తున్నాయి. విలీనం తర్వాత మస్క్ సంపద మరో 110 బిలియన్ డాలర్లు మేర పెరుగనున్నది. ప్రస్తుతం టెస్లా..ఎలక్ట్రిక్ కార్లను విక్రయిస్తుండగా, స్పేస్‌ఎక్స్‌కు చెందిన రాకెట్లు, డాటా సెంటర్లు, శాటిలైట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నది.

### జీఎస్టీలో సంస్కరణలు..
### నవంబర్ 1 నుంచి కొత్త రూల్స్ అమలు.. వీరికి లబ్ధి




కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో తీసుకొచ్చిన సంస్కరణలు నవంబర్ 1 నుంచి అమలు కానున్నాయి. దీనిలో భాగంగా కీలక మార్పులకు కేంద్ర ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని జీఎస్టీ కౌన్సిల్ సిద్ధమైంది. ముఖ్యంగా చిరు వ్యాపారులకు లబ్ధి చేకూరేలా ఈ సంస్కరణలు ఉండనున్నాయి. నవంబర్ 1 నుంచి అమలులోకి రానున్న కొన్ని కీలక జీఎస్టీ సంస్కరణలు ఇవి. చిరు వ్యాపారులు తమ జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభంగా చేయవచ్చు. ఈ కామర్స్ ప్లాట్‌ఫాంల ద్వారా వ్యాపారులు, వాణిజ్య సంస్థలు తమ సంస్థల్ని సులభంగా రిజిష్టర్ చేసుకోవచ్చు. అనేక రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న చిన్న సంస్థలు సులభంగా రిజిష్టర్ చేసుకునే వీలుంది. ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్ వర్క్ కూడా సులభంగా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. కావాల్సిన డాక్యుమెంట్ల వివరాల్ని కూడా ఈజీగా పొందే వీలుంది. జీఎస్టీ రీఫండ్ కూడా త్వరగా పూర్తవుతుంది. సంబంధిత డాక్యుమెంట్లు సమర్పిస్తే అర్హులైన వారికి జీఎస్టీ రీఫండ్ ప్రక్రియ వెంటనే పూర్తవుతుంది. ఈ విషయంలో ఏ అధికారి సాయం అవసరం లేదు. జీఎస్టీకి సంబంధించి షోకాజ్ నోటీసులు జారీ చేసేందుకు కనీస పరిమితిని రూ.10,000గా నిర్ణయించారు. అనవసర, ఫిర్యాదులు, నిర్వహణ వ్యయాలను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది జీఎస్టీ కౌన్సిల్. అక్టోబర్ 8న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 57వ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ట్యాక్స్ చెల్లింపుల ప్రక్రియ సులభంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగేందుకు తాజా నిర్ణయాల్ని అమలు చేయనున్నారు. అలాగే, ఇతర రాష్ట్రాల్లో వ్యాపారం చేయాలనుకునేవారికి ఇంతకుముందు జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కష్టతరంగా ఉండేది. ఇప్పుడు సులభంగా చేసింది.

# రాగి.. బంగారమాయెనే!

**2025-26లో భారీగా పెరిగిన వినియోగం**

**2,100 కిలో టన్నులకు చేరిక**

**ఇన్‌ఫ్రా, ఆటో, నిర్మాణ రంగాల్లో డిమాండ్**



**న్యూఢిల్లీ:** దేశీయంగా ఆటోమోటివ్, నిర్మాణ, మౌలిక తదితర రంగాల్లో రాగికి భారీ డిమాండ్ నెలకొంది. దీనితో 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో వినియోగం 12 శాతం పెరిగి 2,100 కిలోటన్నులకు (కేటీ) చేరింది. ఇంటర్నేషనల్ కాపర్ అసోసియేషన్ ఇండియా (ఐసీఏ ఇండియా) విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. వీటి ప్రకారం వైర్లు, కేబుల్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లతో పాటు ఎలక్ట్రికల్, పారిశ్రామిక రంగాల్లో ఉపయోగించే ఉత్పత్తుల తయారీకి కీలకంగా ఉండే రాగికి 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో డిమాండ్ 1,878 కేటీగా నమోదైంది. 'రాగికి డిమాండ్ నెలకొనడమనేది దేశీయంగా ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమవుతున్న తీరును ప్రతిబింబిస్తుంది. మౌలిక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేలా సానుకూల పాలసీలు, పారిశ్రామికీకరణ, స్వచ్ఛ ఇంధనాలవైపు మళ్లుతుండటం మొదలైన అంశాల వల్ల రాగికి డిమాండ్ మరింతగా పెరుగుతుంది' అని ఐసీఏ ఇండియా ఎండీ మయూర్ కర్మార్కర్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాగి వినియోగాన్ని ప్రోత్సహించేందుకు 1959లో ఏర్పాటైన లాభాపేక్షరహిత అంతర్జాతీయ సంస్థ ఇంటర్నేషనల్ కాపర్ అసోసియేషన్ భారత విభాగంగా ఐసీఏ ఇండియా పని చేస్తోంది. కాపర్ అలయన్స్‌లో సభ్యత్వం కూడా ఉంది.

**మౌలికం దన్ను..**

గత ఆర్థిక సంవత్సరంలో అదనపు డిమాండ్‌కి మౌలిక రంగం ప్రధాన చోదకంగా నిల్చినట్లు ఐసీఏ ఇండియా తెలిపింది. మొత్తం కాపర్ వినియోగంలో 22 శాతం వాటా ఉండే ఈ రంగంలో డిమాండ్ వార్షిక ప్రాతిపదికన 29% మేర పెరిగినట్లు వివరించింది. ఇక 2025 ఆర్థిక సంవత్సరంలో నెమ్మదించిన ఆటోమోటివ్ పరిశ్రమ కూడా పుంజుకుంది. ప్యాసింజర్ వాహనాలు, కమర్షియల్ వాహనాలు, ట్రాక్టర్ల అమ్మకాల వృద్ధి దన్నుతో ఈ విభాగంలో రాగి వినియోగం 14% పెరిగింది. డిమాండ్‌లో నాలుగో వంతు వాటా ఉండే నిర్మాణ రంగంలో వినియోగం తొమ్మిది శాతం వృద్ధి చెందింది. ప్రీమియం హౌసింగ్ ప్రాజెక్టులు, కమర్షియల్ రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు, పట్టణీకరణలాంటి అంశాల కారణంగా బిల్డింగ్ వైర్లు, పవర్ కేబుల్స్ మొదలైన వాటికి డిమాండ్ ఏర్పడింది. ప్రస్తుతం ప్రాథమిక దశలో ఉన్న డేటా సెంటర్ల వాటా మొత్తం డిమాండ్‌లో 1% కన్నా తక్కువే ఉంది.

## కొత్త కార్లకు ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ తప్పనిసరి



**న్యూఢిల్లీ:** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కేంద్ర రోడ్ల రవాణా మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. 2030 అక్టోబరు నుంచి కొత్త కార్ల మోడళ్లలో అధునాతన అత్యవసర బ్రేకింగ్ వ్యవస్థ (ఏఈబీఎస్)ను తప్పనిసరి చేయాలని ప్రతిపాదించింది. ఇప్పటికే ఉన్న పాత కార్ల మోడళ్లకు 2032 అక్టోబరు నుంచి ఈ నిబంధనను అమలు చేయాలని సూచించింది. ఈ మేరకు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అక్టోబరు 19, 2026న ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆటోమోటివ్ ఇండస్ట్రీ స్టాండర్డ్ (ఏఐఎస్--185)కు అనుగుణంగా ఈ వ్యవస్థ ఉండాలని ముసాయిదాలో పేర్కొన్నారు. ఈ ముసాయిదా నిబంధనలపై ప్రజాభిప్రాయాలను స్వీకరించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో డ్రైవర్ స్పందించకపోతే 'ఏఈబీఎస్' ఆటోమేటిక్‌గా బ్రేకులు వేస్తుంది. తద్వారా ప్రమాదాన్ని నివారించడం లేదా ఢీకొన్నప్పుడు దాని ప్రమాద తీవ్రతను తగ్గించడం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాల్లో ఈ వ్యవస్థను అమర్చడం తప్పనిసరి కానుంది. మధ్య తరహా, భారీ వాణిజ్య వాహనాల భద్రతను పెంచేందుకు బ్రేకింగ్ వ్యవస్థలకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను ప్రతిపాదించింది. ట్రక్కుల్లో బ్రేకుల పనితీరును మెరుగుపరిచేందుకు సవరించిన బ్రేకింగ్ ప్రమాణాలను 2027 అక్టోబరు 1 నుంచి తప్పనిసరి చేయనుంది. అదే తేదీ నుంచి ట్రక్కులకు ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్‌సీ) వ్యవస్థను కూడా అమలు చేయనున్నారు. ఏఐఎస్--162 ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ఈ వ్యవస్థ, ముఖ్యంగా మలుపుల్లో బ్రేకులు వేసినప్పుడు వాహన స్థిరత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

## కివీస్‌తో తొలి టీ20 మ్యాచ్..
## ఇండియాను గెలిపించిన నమన్ ధీర్, సంజూ శాంసన్






**క్రైస్ట్‌చర్చ్:** నమన్ ధీర్ స్టన్నింగ్ బ్యాటింగ్ చేశాడు. కేవలం 15 బంతుల్లోనే అతను 42 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 5 బౌండరీలు, రెండు సిక్సర్లు ఉన్నాయి. 280 స్ట్రయిక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేశాడు. దీంతో కివీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్(ఢీజ×చీణ)లో.. టీమిండియా 4 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. 226 రన్స్ భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే విక్టరీ ఖాతాలో వేసుకుని అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆధిక్యాన్ని సాధించింది. భారత ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఆరంభంలో ఊచకోత కోశారు. ఆ ఇద్దరూ తొలి వికెట్‌కు 93 రన్స్ జోడించారు. పవర్‌ప్లేలో సంజూ, అభిషేక్ .. బౌండరీలతో హోరెత్తించారు. అభిషేక్ 12 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్సర్లతో 29 రన్స్ చేశాడు. ఇక శాంసన్ 33 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 67 రన్స్ చేశాడు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కూడా బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. అతను 28 బంతుల్లో 42 రన్స్ స్కోరు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 225 రన్స్ చేసింది. ఫిన్ అలెన్, గ్లెన్ ఫిలిప్స్ ఇద్దరూ విధ్వంసకర బ్యాటింగ్ చేశారు. అల్లెన్ 24 బంతుల్లో 45, ఫిలిప్స్ 40 బంతుల్లో 82 రన్స్ చేశారు. టీ20ల్లో స్వదేశీ పిచ్‌పై కివీస్‌కు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. దాదాపు నాలుగేళ్లు ఇంటర్నేషనల్ క్రికెట్ దూరంగా ఉన్న భువనేశ్వర్ కుమార్ ఈ మ్యాచ్‌లో ఆడాడు. అయితే భువీ అంతగా ఆకట్టుకోలేకపోయాడు. అతని ఖాతాలో వికెట్ పడలేదు. కివీస్ ఓపెనర్ టిమ్ సీఫర్ట్ 17 బంతుల్లో 24 రన్స్ చేశాడు. న్యూజిలాండ్ చివరి 30 బంతుల్లో 67 రన్స్ చేసింది. అర్షదీప్, అక్షర్, మయాంక్ యాదవ్‌లు చెరో ఒక వికెట్ తీసుకున్నారు.

### శ్రీలంక సంచలన విజయం.. 430 టార్గెట్ హాంఫట్



ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా రావాల్పిండి వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లో శ్రీలంక సంచలన విజయం సాధించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 430 పరుగుల భారీ లక్ష్యాన్ని శ్రీలంక ఛేధించి చరిత్ర సృష్టించింది. వన్డే క్రికెట్ హిస్టరీలోనే ఇది రెండో అత్యధిక విజయవంత రన్ చేజ్ కావడం విశేషం. అయితే శ్రీలంకకు మాత్రం ఇదే హైయిస్ట్ ఛేజింగ్.

**చెలరేగిన లంక బ్యాటర్లు**

భారీ లక్ష్య ఛేధనలో ఆరంభంలోనే శ్రీలంకకు భారీ షాక్ తగిలింది. ఓపెనర్ కమిందు మెండిస్(18)తో పాటు కెప్టెన్ కుశాల్ మెండిస్(0) వరుస క్రమంలో పెవిలియన్‌కు చేరారు. ఈ సమయంలో మరో ఓపెనర్ అవిష్కా ఫెర్నాండో(97), యువ ఆటగాడు పవన్ రత్నాయకే(106 బంతుల్లో 130) ప్రత్యర్థి బౌలర్లపై ఎదురు దాడికి దిగారు. అవిష్కా ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ దాసున్ షనకా ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 50 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్సర్లతో 97 పరుగులు చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. పవన్, శనక ఔటయ్యాక జట్టును నడిపించే బాధ్యతను జనిత్ లియానగే(27 బంతుల్లో 61) తీసుకున్నాడు. అయితే జోష్ టంగ్ వేసిన చివరి ఓవర్‌లో లంక విజయానికి కేవలం 8 పరుగులు మాత్రమే అవసరమయ్యాయి. దీంతో శ్రీలంక ఈజీగా విజయం సాధిస్తుందని అంతా భావించారు. తొలి బంతికి లియానగే సింగిల్ తీసి దునిత్ వెల్లలాగేకు స్ట్రైక్ ఇచ్చాడు. అయితే వరుసగా శ్రీలంక రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో ఒక్కసారిగా మ్యాచ్ ఇంగ్లండ్ వైపు మలుపు తిరిగింది. క్రీజులోకి వచ్చిన అషితా ఫెర్నాండ్ సింగిల్ తీసి లియానగేకు స్ట్రైక్ ఇచ్చాడు. చివరి రెండు బంతుల్లో లంక విజయానికి 6 పరుగులు అవసరమవ్వగా.. లియానగే భారీ సిక్సర్ బాది జట్టుకు చారిత్రత్మక విజయాన్ని అందించాడు.

**బ్రూక్ డబుల్ సెంచరీ**

అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 429 పరుగుల భారీ స్కోర్ సాధించింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ అద్భుతమైన డబుల్ సెంచరీతో చెలరేగాడు. ఓవరాల్‌గా 116 బంతులు ఎదుర్కొన్న బ్రూక్.. 21 ఫోర్లు, 10 సిక్సర్లతో 202 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు విల్ జాక్స్(66), జో రూట్(69), టామ్ బాంటన్(50) హాఫ్ సెంచరీలతో రాణించారు. అయినప్పటికి ఇంగ్లండ్ ఓడిపోవడంతో బ్రూక్ ద్విశతకం వృథా అయిపోయింది.

## స్పోర్ట్స్

### ఆస్ట్రేలియాను చిత్తు చేసిన సౌతాఫ్రికా




సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో ఇన్నింగ్స్ అండ్ 31 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘనవిజయం సాధించింది. దీంతో మూడు టెస్టు సిరీస్‌ను 1-1తో ప్రోటీస్ సమం చేసింది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా తమ తొలి ఇన్నింగ్స్‌ను 425/9 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా (179) వీరోచిత సెంచరీతో కదం తొక్కాడు. అతడితో పాటు మార్కో జాన్సెన్ కూడా 85 పరుగులతో రాణించాడు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్ 5 వికెట్లతో సత్తాచాటాడు.

**కుప్పకూలిన ఆసీస్**

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియాను సఫారీ బౌలర్లు దెబ్బతీశారు. మార్కో జాన్సెన్ 5 వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ కేవలం 99 పరుగులకే ఆలౌటై ఫాలోఆన్ ఆడింది. రెండో ఇన్నింగ్స్(ఫాలో ఆన్)లో కూడా ఆసీస్ బ్యాటర్ల తీరు మారలేదు. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (121) సెంచరీతో సత్తాచాటినప్పటికి, ఇతర బ్యాటర్ల నుంచి తగిన సహకారం లభించలేదు. స్కాట్ బోలాండ్(40), అలెక్స్ కారీ(37) కాస్త ఫర్వాలేదన్పించారు. ఫలితంగా ఆసీస్ ఫాలో ఆన్‌లో 295 పరుగులు చేసి ఇన్నింగ్స్ తేడాతో ఓటమి పాలైంది. సెకెండ్ ఇన్నింగ్స్‌లో సఫారీ పేసర్లు కాగిసో రబాడా నాలుగు, వియాన్ ముల్డర్ మూడు వికెట్లతో చెలరేగారు. ఇరు జట్ల మధ్య సిరీస్ డిసైడర్ మూడో టెస్ట్ అక్టోబర్ 27 నుంచి కేప్‌టౌన్ వేదికగా ప్రారంభం కానుంది.